

కసుమూరులో 'జగనన్న సురక్ష'

వెంకటాచలం : పేదలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య పేర్కొన్నారు. మండలంలోని కసుమూరులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల

నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎంపిడిఒ వెంకట రమేష్, సర్పంచ్ కడివేటి శివ ఉన్నారు.

ఖరీఫ్ ఖతం.. రబీ వైపు చూపులు..!

వర్షాభావంతో రైతులకు ఈ ఏడాది కంట కన్నీరే..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

గత నాలుగేళ్లుగా ఖరీఫ్, రబీ కాలాల్లో పంటలు మెండుగా పండితే ఈ ఏడాది ఖరీఫ్ కు కాలం చెల్లింది. రబీ వైపు ఎదురుచూసినా వర్షాభావ కారణంతో రైతులకు కన్నీరే మిగిలేటట్లు ఉంది. జిల్లా వ్యాపితంగా ఖరీఫ్‌లో 49,898 హెక్టార్లలో వరి, చిరుధాన్యాలు తదితర పంటలు అధికారుల అంచనాల ప్రకారం సాగు కావాల్సి ఉంది. అయితే 45,652 హెక్టార్లలో సాగైనా వర్షాభావ కారణంగా పంట దిగుబడులు నామమాత్రంగానే ఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి పెట్టుబడులు కూడా రావేమోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు రబీ సీజన్ వరి, జొన్న, మొక్కజొన్న, రాగి, కంది, మినుము, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ తదితర పంటలు 20,856 హెక్టర్లు సాగు కావాల్సి ఉండగా దాదాపు రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న కేవలం 1,118 హెక్టార్లలో సాగైందని, వ్యవసాయ అధికారులు పేర్కొం టున్నారు. కేవలం ఒక్క శాతం సాగవ్వడంతో మిగిలిన 99శాతం సాగు అగుమ్య గోచరంగానే మిగిలిందని పేర్కొం టున్నారు.

కాలువలకు నీరు గగనమే..

ఖరీఫ్ దాటి రబీ సీజన్ వచ్చినా కాలువల్లో చుక్కనీరు లేకపోవడంతో పంట సాగు గగనమైందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకూ నెల్లూరు జిల్లాలో కావలి కెనాల్, కండలేరు, రాళ్లపాడు తదితర కాలువలకు చుక్కనీరు లేక పోవడంతో కేవలం బోరు బావుల ద్వారానే ఖరీఫ్ పంట కాస్తో కూస్తో సాగు చేయ గలిగిన రబీ పంటలు ఈ యేడు దాదాపు కనుమరుగైనట్లే కనిపిస్తుంది. మరో వారం పది రోజుల్లో వర్షం రాకపోతే రబీ మొత్తం



పెన్నా నదిలో నీరు లేక ఇసుక దిబ్బలు కనిపిస్తున్న దశ్యం

కనిపించదని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

పశుగ్రాసం కొరత..

జిల్లాలో పంటలతోపాటు పశువుల పోషణ కూడా ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఇక్కడ రైతులు పాడి పంటలతో సంతప్తిగా జీవిస్తున్న తరుణంలో వర్షాభావ కారణంగా పశువులకు కూడా గ్రాసం కొరత తీవ్రతరం కానుంది. దీంతో పశువులను కళ బేరాలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని సర్వత్ర రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బలవంతపు భూసేకరణ ఆపండి..!

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు డిమాండ్

ప్రజాశక్తి-గుడ్లూరు : రామాయపట్నం పోర్టు పరిధి లోని రావూరులో బలవంతపు భూసేకరణ ఆపాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. రైతులంతా ఐక్యంగా ఈ బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గుడ్లూరు మండలం రావూరు గ్రామంలో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ రైతులతో కలిసి పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం సభ నిర్వహించారు. ఈ సభకు పి. కృష్ణ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ నరసింగరావు మాట్లాడుతూ గ్రామం మొత్తం ఏకగ్రీవంగా తామ భూములు ఇచ్చేది లేదని చెప్పినప్పటికీ ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడం సరి కాదన్నారు. వెంటనే బలవంతపు భూసేకరణ ఆపి రావూరు గ్రామ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోర్టుకు అను బంధంగా 20 కిలోమీటర్లు పరిధిలో పరిశ్రమలు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

పెట్టవచ్చునని, రైతులు వద్దనున్న తరువాత,పెట్టడం సరికాదన్నారు. భూమి తల్లి లాంటిది, భూమిని వదిలేస్తే, భూ యజమానులు, భూమి మీద బ్రతికే వ్యవసాయ కూలీలు ఎలా బతకాలని ప్రశ్నించారు. రైతు భూమిని నమ్ముకుంటాడని, భూమిని అమ్ముకొడని తెలిపారు. అలాంటి రైతు భూమిని రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు భూమి ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని, కానీ తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిందని ఆయన గుర్తు చేశారు. రావూరు దళితులు సాగు చేస్తున్న, 180 ఎకరాల అసైన్‌మెంట్ భూములకు పట్టా భూములతో సమానంగా నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైల్వే ట్రాక్ కోసం భూములు ఇచ్చిన దళిత రైతులకు 12 ఎకరాలకు, చేవూరు రైతులతో పాటు నష్ట పరిహారం చెల్లించి, బావులకు బోర్లకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు జీ.వెంకటేశ్వర్లు, జీవీబీకుమార్, ఎస్. ఏ. గౌస్,పి. పెంచలయ్య,చేవూరు, రావూరు గ్రామ రైతులు ఎన్. వెంకటేశ్వర్లు, ఇరు వూరి బ్రహ్మయ్య, ఉపేంద్ర, పి.కృష్ణ, ఎం.మురళి,వై.నరసింహారావు, వై సుబ్బా రావు, మిరియం సుబ్బారావు ఉన్నారు.

కనిగిరి రిజర్వాయర్ గేట్లకు మరమ్మతులు చేపట్టాలి

రైతు సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

కనిగిరి రిజర్వాయర్ నుంచి తూర్పు కాలువకు నీరు విడుదల చేసే గేట్లు మరమ్మతులకు నోచుకున్నాయని, వాటి ద్వారా నీరు వృథాగా పోతుందని పలు రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి గేట్లకు మరమ్మతులు చేసి నీరు వృథాగా పోకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నాయకులు కనిగిరి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మరమ్మతులకు గురైన గేట్లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ గేట్లకు తక్షణమే మరమ్మత్తులు చేయించి నీరు వృదాగా పోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తొలి కారుకు రైతులు నార్లు

రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు

పోసుకునేందుకు సిద్ధపడే సమయం దగ్గరపడిందన్నారు.అయితే వర్షాలు పడక ప్రకతి సహకరించక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి సమయంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, రిజర్వాయర్ మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం కారణంగా నీరు వృథాగా పోతుందన్నారు.. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కనిగిరి రిజర్వాయర్ గేట్లకు తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. జిల్లాకు ప్రధాన జలాశయంగా ఉన్న సోమశిల అప్రాన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, మూలి వెంగయ్య ,గండవరపు శ్రీనివాసులు, జానీ భాష ,కౌలు రైతుల సంఘం నాయకులు ముత్యాల గురునాథం, తుళ్లూరు గోపాల్, ఖాదర్ మస్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు ఉన్నారు.

'స్ట్రోక్ కనెక్ట్' యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

నరాలకు సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆ వ్యాధి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి సంకేతాలు అందజేసి అప్రమత్తం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 'స్ట్రోక్ కనెక్ట్' పేరుతో యాప్‌ను అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ ప్రారంభించారు. ఆదివారం స్థానిక రామూర్తినగర్ ప్రాంతంలోని డాక్టర్ బిందుమీనన్ ఫౌండేషన్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరాల సంభందిత వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని పేదల కోసం ఏర్పాటై విజయవంతంగా కొనసాగుతున్న డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్ కీలకమైన మైలురాయిని చేరుకుందన్నారు. అంకిత భావం, నిబద్ధతతో ముందుకెళ్తున్న ఈ ఫౌండేషన్ 10 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తయిందన్నారు. కె.ఎం.ఆర్ నంబియార్ ఛైర్మెన్ గా, ప్రముఖ న్యూరాజస్ట్ డాక్టర్ బింధు మీనన్ కార్యదర్శిగా 2013 ఆగస్టు 26న డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు నరాల సంభందిత సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఉచితంగా వైద్య

యాప్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

సహాయం అందించడం ఫౌండేషన్ యొక్క లక్ష్యంగా పయనిస్తుందన్నారు.ఈ యాప్ స్ట్రోక్ రోగుల వ్యాధి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి సంకేతాలిస్తుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్రంలో దివాలా అంచుకు చేరిందని, చేతగాని వ్యక్తికి పగ్గాలు అప్పగిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు పట్టణంలోని 18వ వార్డులో ఆదివారం బాబుతో నేను కార్యక్రమం జరిగింది. నాగేశ్వరరావుతో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం సహా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ అప్పు తీసుకురాకుండా ప్రభుత్వ బండి నడిచే పరిస్థితి లేదన్నారు. లక్షల కోట్లు అప్పు తెస్తున్నా అభివద్ధి ముందుకు సాగడం లేదని, తెచ్చిన సొమ్మంతా ఏమైపోతుందో అర్థం కావడం లేదన్నారు. దివి శివరాం మాట్లాడుతూ చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం, ఆయన పట్ల వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు రాష్ట్రాలను అభివద్ధి పథంలో నడిపిన చంద్రబాబు నాయుడు పట్ల ఇంత కక్షపూరితంగా వ్యవహరించడం దారుణమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరించాలని ఆయన కోరారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు నగర జయకష్ణ, స్థానిక నాయకులు పువ్వాడి రమణయ్య, ఈదర రవణమ్మ, సయ్యద్ జియావుద్దీన్, రావి జాలయ్య, ఓరుగంటి రమణయ్య, గనిపినేని మల్లికార్జున, ఓరుగంటి శేషారావు, చిడిపోతు కోటేశ్వరరావు, చిడిపోతు రామానాయుడు, సారధి, కేశినేని వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ బాబు, రావి వెంకటేశ్వర్లు, చిమ్మిరి రామచంద్ర ప్రసాద్, వడ్డెళ్ళ మాధవ, వడ్డేళ్ళ వెంకట్రావు, నల్లూరి సింగయ్య, అత్తోట మాల్యాద్రి, దివి శ్రీధర్, ఉన్నం కష్ణమోహన్, దివి శ్రీనివాసరావు (బుజ్జి), పిడికిటి రఘు, బెల్లం వెంకటేశ్వర్లు, దివి వెంకటేశ్వర్లు, దివి కొండయ్య, అమర రామలింగయ్య ఉన్నారు.

ఆదర్శప్రాయుడు 'నారు కృష్ణయ్య'

సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

తుది వరకు కమ్యూనిస్టుగా కొనసాగిన కార్మికోద్యమ నేత నారు కృష్ణయ్య ఆదర్శప్రాయులు అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బాలాజీనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్మికోద్యమనేత నారు క్రిష్ణయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎస్‌కె రెహనాబేగం అధ్యక్షత వహించారు. సంస్మరణ సభా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు నారు క్రిష్ణయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్, పలు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొని నారు కృష్ణయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తొలుత సిపిఎం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ నారు క్రిష్ణయ్య చౌకచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి అని, ఆ ప్రాంతంల భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహించిన పోరాటలను నేరుగా చూసి, పార్టీ ఆశయాల పట్ల ఆకర్షితులైయ్యారన్నారు. ఎమర్జెన్సీ సమయం నుంచి నిజాయితీ, నిబద్ధతతో పార్టీలో పనిచేశారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నగర కార్యదర్శిగా నారు క్రిష్ణన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. నివాస

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రాంతాల్లో శాఖలు ఏర్పాటు చేయడం, స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేశారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అణగారిన కుటుంబంలో జన్మించి, స్పినింగ్ మిల్ వర్కర్‌గా ఉంటూ కార్మికులను ఐక్యం చేసి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధన కోసం చివర వరకు పోరాటం చేశారన్నారు. జిల్లాలో కూలి పోరాటాలు, భూ పోరాటాలు, రైతుల గిట్టుబాటు ధరల కోసం జరిగే పోరాటాలకు కార్మిక వర్గాన్ని సైతం మద్దతుగా నిలిపిన వ్యక్తి నారు క్రిష్ణయ్య అన్నారు. సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ స్పినింగ్‌మిల్ లో పనిచేస్తూ కమ్యూనిస్టు నాయకులు జక్కా వెంకయ్య, శ్రీహరి ప్రోత్సాహంతో సిఐటియులో చేరి యూనియన్ ఉద్యమాలను నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు మాట్లాడుతూ నారు క్రిష్ణయ్యతో ఉన్న సంబంధాన్ని వివరించారు. కమ్యూనిస్టుగా ఉండటం... చివర వరకు దానిలో కొనసాగడం.. అంకితమైన ఆలోచనతో, భావాలతో ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడటం, కార్యకర్తలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను దిగ్విజయంగా నారు క్రిష్ణయ్య నిర్వహించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ నాగభూషణం మాట్లాడుతూ సిఐటియు జిల్లా కార్యదర్శిగా,సిపిఎం నగర కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అనేక కార్మికోద్యమాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భూమికను పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, యటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఐటియుసి నాయకులు

వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి : ఎఐటియుసి

ప్రజాశక్తి-కందుకూరు : ఎఐటియుసి 14వ వార్షికోత్సవాన్ని అన్ని ప్రాంతాల్లో అట్టహాసంగా నిర్వహించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిలాని ఖాన్ ,శంకర్ కిషోర్ పిలుపునిచ్చారు. ఎఐటియుసి కందుకూరు నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం ఆ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు కె మురళీకష్ణ అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో ఆదివారం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఖాన్, శంకర్ లు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన ఏఐటీయూసీ చరిత్ర కార్మికులకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, బాలగంగాధర్ తిలక్ , సుభాష్ చంద్రబోస్, ముజఫర్ అహ్మద్,ముగ్దూం మొహిద్దీన్ లాంటి యోధులు ఏఐటీ యూసీకి సారథ్యం వహించారని వారు తెలిపారు. ఏఐటీయూసీ 14వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 31న కందుకూరులో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి. మాల్యాద్రి, కోశాధికారి ఎన్. నరసయ్య, పెయింట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జె. రవి, ఏఐటియుసి అనుబంధ రూరల్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్, మహేంద్ర, ఫ్రాంక్లిన్ ఉన్నారు.

విజయ దశమి శుభాకాంక్షలు : కంచర్ల

ప్రజాశక్తి-కందుకూరు : తూర్పు రాయలసీమ నియోజకవర్గ ప్రజలకు పట్టభద్రుల ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనం దోత్సవాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



కంచర్ల శ్రీకాంత్

సంతోషం వెల్లివిరియాలి : మానుగుంట

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

కందుకూరు నియోజకవర్గం ప్రజలు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి పనిలో విజయం చేకూరాలని, ప్రతి ఒక్కరు అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలోని మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో 6 కుటుంబాలు ఆదివారం టిడిపిలో చేరాయి. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బాలరాజు నాగార్జున, బాలరాజు రామకష్ణ, దామా రవి, జడ శ్రీకాంత్, పూరిమిట్ల బ్రహ్మయ్య, యశ్వంత్ కుటుంబాల వారు చేరి వారందరికీ నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పని అయిపోయిందన్నారు. ఆ పార్టీ దోపిడీ విధానాన్ని చూసి అనేకమంది పార్టీని వీడుతు న్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వర్లు, కిలారి సుబ్బరాయుడు, వీరంరాజు, రాజశేఖర్, టెంకం మల్లికార్జున, బంగారు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ , పార్టీ నాయకులు చిత్తారి మల్లికార్జున, కొండలరావు ఉన్నారు.

ప్రజలు అభివృద్ధిని గుర్తుపెట్టుకున్నారు..

మాజీ మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : టిడిపి హయాంలో జరిగిన అభివద్ధి పనులు ప్రజలు గుర్తు పెట్టుకు న్నారని అధికారంలోకి రాగానే పెండింగ్ సమస్యలను పరిష్కార మార్గాలు చూపి మరింత అభివద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 46వ డివిజన్లో ఆదివారం ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆ డివిజన్లో ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. స్థానిక నేతలు, కార్యకర్తలు వారిని సాల్వ గజమాల తో సన్మానించి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. నేను చేసిన అభివద్ధిని గుర్తుపెట్టుకున్నందుకు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కటూరపాలెంలో కళ్యాణ మండపం నిర్మించాలని ప్రజలు కోరగా అధికారంలోకి రాగానే నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 2024లో అఖండ మెజారిటీతో టిడిపి గెలవడం ఖాయమన్నారు.

నారాయణ దంపతులకు హారతి ఇస్తున్న ప్రజలు

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవ చేస్తానన్నారు.

ఘనంగా దుర్గాదేవి పూజలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న శ్రీ కేదారేశ్వర సమేత కనకదుర్గాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వైభవంగా నిర్వహిస్తున్నారు. దుర్గాష్టమి సందర్భంగా ఆదివారం భక్తులకు దుర్గాదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కోవూరి మాధవరావు ఆధ్వర్యంలో అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించి, అమ్మవారికికి కుంకుమ పూజ, అమ్మవారి అష్టోత్తరం, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాధవరావు మాట్లాడారు.

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎస్‌కెబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఎస్‌కెబి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అల్లావుద్దీన్ మాట్లాడుతూ ఎస్‌కెబి చారిటీ ద్వారా దాదాపు 13 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తా మన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తమ ఛారిటీ పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్య అతిధులుగా టూ టౌన్ ఎస్ఐ శివ, వివిధ పార్టీల నాయకులు అజీజ్ అహ్మద్, జియా, హఫీజ్, షానవాజ్, మున్నా, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభంజనాన్ని ఆపలేరు..

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలయికతో ప్రభంజనం ప్రారంభమవుతుందని అది ఆపేశక్తి వైసిపి జగన్మోహన్ రెడ్డికి లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ ఆరోపించారు. ఆదివారం స్థానిక చెంచు రామయ్య నగర్‌లోని ఆయన స్వగృహంలో మండల టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. వైసిపి అరాచక రాక్షస పాలన చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. పుంగనూరులో జరిగిన ఘటన చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై శ్రీకాకుళం నుండి సైకిల్ యాత్రను చేపట్టి వచ్చిన వారిని ఏ విధంగా అవమానిస్తారో ప్రజలు గమనించారు. దేశ, రాష్ట్ర ప్రజలు చూశారని అధికారం కళ్ల తలకెక్కి ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. 2024లో జరిగే ఎన్నికలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కలయికతో వచ్చే ప్రజా ఉప్పెనలో వైసిపి పార్టీ కొట్టుకుపోవడం తథ్యమని ధ్రువీకరించారు. నవంబర్ 1వ తేదీ నుండి నారా లోకేష్ పిలుపుమేరకు ప్రతి గ్రామం ప్రతి ఇంటికి తిరిగి ఓటర్ వెరిఫికేషన్ బాబుతో నేను భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాలు మరింత రెట్టింపుతో ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతలపోయిన బయన్న, ఓబులరెడ్డి రవీంద్రరెడ్డి, రాజా నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

'సాంబశివ' ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల రోగులకు సహాయకులకు, సిబ్బందికి మార్చి 31వ తేదీన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచి పరమేశ్వర్ రెడ్డి నిత్య అన్నదానం ప్రారంభించి రోగులకు పట్టెడు అన్నంపెట్టి ఎంతోమంది పేదలకు ఆకలి తీరుస్తున్నాడు. అంతేకాకుండా కంచి పరమేశ్వర్ రెడ్డి మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలలో ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి అంత్యక్రియలకు ఇబ్బందులు పడుతూ అప్పుల కోసం అందరూ చుట్టూ తిరుగుతున్న దాన్ని గమనించి వారికి తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందించే విధంగా ఒక ఉత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆయన ఆదివారం ట్రస్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిత్య అన్నదానం ఏర్పాటు చేసి దాదాపు 7నెలల కావస్తుందని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. ఈ క్రమంలో సొంత ఊరికి మరేదైనా సేవ చేయాలని తలంపుతో మున్సిపల్ పరిధిలోని 23 వార్డులలో పేదలు ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియల కోసం ఆ కుటుంబీకులకు అప్పటికప్పుడే రూ.10వేలు ఆర్థికసాయం అందజేయనున్నట్లు తెలిపారు. విజయదశమి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టం ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు రోజుల్లో అలాంటి సంఘటనలు జరిగి ఉంటే వారికి విజయదశమి రోజున ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. పేదలకు తన వంతు సాయంగా సేవ చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు కేవీ శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, యానాది రెడ్డి, కే చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని ఉన్నంరాజుపల్లి గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల బాధపడుతున్న రోగులను ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ కలిసి వారిని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. పక్షవాతంతో బాధపడుతున్న కప్పా పెద్ద వెంకట సుబ్బరాజు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న సరికొండ వినయ్ కుమార్ రాజును, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఓంకారం శివకుమారి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓంకారం పెద్ద వెంకటమ్మను పరామర్శించి ధైర్యం చెప్పి, అందరికీ తక్షణ ఆర్థికసాయాన్ని ఆయన అందించారు. చింతం పెద్ద సుబ్బారెడ్డి, బసిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, కల్లూరి వేంకటేశ్వర్ల రెడ్డి, చింతంరెడ్డి తిరుపతిరెడ్డి, బసిరెడ్డి ఆనందరెడ్డి, తోకల కొండా రెడ్డి, కప్ప బాబురాజు, కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, కల్లూరి జయరాం రెడ్డి, మాజీ ఎంపిటిసి గోవింద నాగయ్య, బసిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, డబ్బుగుంట బుజ్జయ్య పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై 'కాకర్ల' ఆరా

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని పడమటి రొంపిదొడ్లలో రైతు సమస్యల గురించి, రోజువారీ వ్యవసాయ కూలీల పడుతున్న కష్టాల గురించి ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు కాకర్ల సురేష్ రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయిన టిడిపి సీనియర్ నాయకులు ఉజ్జర్ల మోహన్ రెడ్డి పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. అదే గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న జెక్కల బాలకృష్ణయ్యను పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థికసాయాన్ని అందించారు. చింతం పెద్దసుబ్బారెడ్డి, బసిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, కల్లూరి వేంకటేశ్వర్ల రెడ్డి, చింతంరెడ్డి తిరుపతిరెడ్డి, బసిరెడ్డి ఆనందరెడ్డి, తోకల కొండా రెడ్డి, కప్ప బాబురాజు, కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, కల్లూరి జయరాం రెడ్డి, మాజీ ఎంపిటిసి గోవింద, నాగయ్య, బసిరెడ్డి వెంకటేశ్వర్లరెడ్డి, డబ్బుగుంట బుజ్జయ్య పాల్గొన్నారు.

రామయ్య కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామానికి చెందిన శేషం జానకి రామయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితం అయినా విషయం తెలుసుకున్న పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సుధాకర్ ఆదివారం వారి కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రజలకు చేస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న జానకి రామయ్య కుటుంబానికి తమ సహాయ, సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులున్నారు.

షాదీమంజిల్ పునరుద్ధరణ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలిలోని షాదీమంజిల్‌ను పునరుద్ధరించేందుకు పట్టణంలోని షాదీ మంజిల్ ఆవరణంలో పట్టణ ముస్లిములు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అందరూ తమతమ అభిప్రాయాలను తెలిపారు. మరోసారి సమావేశం ఏర్పాటుచేసి, మరింత మందిని సమీకరించి అభిప్రాయాలను సేకరించాలని అభిప్రాయ పడ్డారు. షాదీ మంజిల్‌ను ఎలా నిర్మించాలి.. దానిని ఎవరి ఆధ్వర్యంలో నిర్వహించాలి.. అని తీర్మానం చెయ్యాలని వచ్చిన వారు అభిప్రాయపడ్డారు. అప్పటివరకు ఎవరో ఒకరు షాదీ మంజిల్ రేపేర్లు చేయించడం సరికాదని అనుకున్నారు. మరోసారి అందరు కృషి చేసి, తదుపరి సమావేశానికి ఎక్కువ ముస్లిములను హాజరయ్యేట్లు ప్రయత్నించాలని తీర్మానించారు. సమావేశానికి పట్టణంలోని ముస్లిం పెద్దలు షేక్.మస్తాన్, సయ్యద్, రఫీ, ఎం.డి.రహిమాన్, డాక్టర్ ఫైజుద్దీన్, ఖాజా పీర్, మహబూబ్ బాషా, గౌస్ బాషా, సిరాజ్, నిజాముద్దీన్, జీలాని, ఖాసీం, ఖాలేషా, నసీర్ అహ్మద్, దస్తగిరి బాషా, సిరాజ్ బాషా, ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో కావలి మహిళలు నృత్యం

ప్రజాశక్తి-కావలి : కావలి శ్రీ శ్రీనివాస భజన మండలి, మహిళల కోలాట బృందం, పెంటెల ఉమారాణి ఆధ్వర్యంలో 20వ తేదీన తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా కోలాటం, నృత్యాలు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కేవలం ఈ నాట్య ప్రదర్శన మాత్రమే జరిగిందన్నారు. ఎంతో రంగరంగ వైభవంగా లక్షలాది మంది భక్తులు తిలకిస్తూ, కన్నుల పండుగగా కోలాటం వేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి తిరువీధులలో ఊరేగింపుగా తిరుగుతున్నప్పుడు స్వామి ముందు కావలి నుండి సుమారు 30మంది మహిళలు వెళ్లి వేశారు. ఈ కోలాటం వేయాలని, అవకాశం కల్పించాని కావలి గాంధీ తిరువీధి ప్రసాద్‌ని అడుగగా ఆయన ఎంఎల్ఎతో మాట్లాడి లెటర్ పెర్మిషన్ ఇప్పించిందుకు ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రత్యకంగా చైర్మన్ బోమన కరుణాకర్ రెడ్డితో చెప్పి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు రామిరెడ్డికి, తిరువీధి ప్రసాద్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు సన్నిధిలో ఇలా కోలాటం వేయడం తమకు అవకాశం రావటం తమ అదృష్టమని వారన్నారు.

కుష్టు రహిత సమాజ నిర్మాణానికి కృషి

ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలీ

ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

గతంలో లెప్రసీ (కుష్టు) వ్యాధి అంటే భయపడేవారు. నేడు వైద్యశాస్త్రం వేగంగా అభివృద్ధి చెంది అనేక వ్యాధుల నియంత్రణకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను ఆసుపత్రులల్లో ప్రభుత్వం సిద్ధం చేసింది. వ్యాధి నిర్ధారణ అయిన తరువాత ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందజేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటుందో ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఎస్‌కె.ఖాదర్‌వలీ మాటల్లో ...

ప్రశ్న. లెప్రసీ వ్యాధి లక్షణాలు ఏమిటీ.. ఎలా వ్యాపిస్తుంది.. చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయా..?

జవాబు. శరీరంపై పోలిపోయిన, రాగి రంగులో మచ్చలు ఏర్పడినా.. ఆ మచ్చలపై స్పర్శ లేక నొప్పి లేకపోయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో ముఖ్యంగా పాదాలు, చేతులు, వేళ్ల తిమ్మెరలు పెడుతునా, చర్మం దళసరిగా మారిపోతున్నా. ముఖ్యంగా ముఖం నూనె రాసినట్లు నిగనిగలాడుతూ కనిపిస్తే కుష్టు వ్యాధి లక్షణాలుగా భావించి వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి. లెప్రసీ వ్యాధి వల్ల శరీరం అంతా పుండ్లుతో నిండిపోతుంది. ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి. మ్యూకస్ పొరను ప్రభావితం చేస్తుంది. క్షయ కారకమైన మైక్రో బ్యాక్టీరియాకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పేరు మైక్రో బ్యాక్టీరియం లెప్రసీగా పిలుస్తారు. ముఖ్యంగా ఛాతీ, పొట్టపైన పొక్కులు లేవడం కనిపిస్తుంది. కుష్టు వ్యాధి ఇతర అంటువ్యాధుల వలే ఒక సూక్ష్మక్రిమి వల్ల వస్తుంది. ఈ వ్యాధి వ్యాధి గ్రస్తుని నుండి గాలి ద్వారా, సన్నిహిత సంబంధాల ద్వారా ఇతరులకు సులువుగా వ్యాప్తి చెందుతుంది.

ప్రశ్న. ఈ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ.. ఎన్ని రోజుల్లో లెప్రసీ వ్యాధి నయం అవుతుంది..?

జవాబు. ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించినా.. అనుమానం వచ్చినా వెంటనే సమీపంలోని కుష్టు వ్యాధి నిర్మూలనా కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలల నుంచి 12 నెలల వరకు మందులు మింగాల్సి ఉంటుంది. ఈ వ్యాధికి గురైన వారు సమాచారాన్ని దాచడం వల్ల పక్కవారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకోవాలి. ఈ వ్యాధి నివారణకు బహుళ ఔషధ (మల్టీ డ్రగ్) చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్స ఎంతో నమ్మకమైనది. ఈ వ్యాధి ఏదశలో ఉన్నప్పటికీ ఈ మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని జయించవచ్చు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తికి ఒకటి నుంచి ఐదు మచ్చలు ఉంటే వారిని పాసీ బ్యాసిల్లరీ(పీబీ)గా గుర్తిస్తారు. వారికి ఆరు నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 9 నెలల్లో కోర్సును పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు మచ్చలు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే వారిని మల్టీ బ్యాసిల్లరీ (ఎంబి)గా గుర్తిస్తారు. వారికి 12 నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 15 నెలల్లో కోర్సును పూర్తి చేయాలి. బహుళ ఔషధ చికిత్సతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. దాదాపు రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు ఖర్చయ్యే మందులను పూర్తిగా ఉచితంగా వ్యాధి గ్రస్తులకు అందిస్తారు. 6 నెలలు నుంచి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుంది.

ప్రశ్న. ఎంతమందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.. ఎంతమందికి టి.బి ఉన్నట్లు నిర్ధారణ అయింది.. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి ఎంత మందికి హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించారు..?

జవాబు. జిల్లాలో 32,22,865 మంది జనాభా ఉంటే ప్రభుత్వం 38,122 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. అయితే వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషితో 41,400 పరీక్షలు నిర్వహించాం. 5,597మందికి టి.బి. లక్షణాలు ఉన్నటు నిర్ధారణ అయింది. జిల్లాలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి హెచ్‌ఐవి నిర్ధారణ పరీక్షలు చేయగా 4,690 మందికి లక్షణాలు ఉన్నట్లు గుర్తించాం. క్షయ వ్యాధి గ్రస్తులకు పూర్తి స్థాయిలో మందులు, ఒక క్రమపద్ధతిలో వాడటంతో 3,324 మంది టి.బి.ని జయించారని చెప్పడానికి ఎంతో ఆనందంగా ఉంది. 2021లో టిబి వ్యాధి గ్రస్తులు చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోగా 4,435 మందికి మధుమేహ వ్యాధి నిర్ధారణ అయింది.

వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శిగా మదన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-జలదంకి : వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శిగా ఇస్కు మదన్మోహన్ రెడ్డి ఎంపికయ్యారు. కావలి మాజీ ఎంపిపి చైర్మన్ దివంగత నేత ఇస్కు వెంకటరామిరెడ్డి తనయునిగా ఇస్కు వెంకటరామిరెడ్డి ఆశయ సాధన కోసం మదన్మోహన్ రెడ్డి రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజాసేవకు అంకితమయ్యారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడే నైజం ఆయన సొంతం అని, తనను నమ్ముకున్న వారి కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడని, అదే ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కారకులైన ఉదయగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల రెడ్డికి, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డికి, పార్టీ సహచర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని నాయకులకు పిలుపునిచ్చారు. ఇస్కు మదన్మోహన్ రెడ్డి ఎంపికపై పలువురు నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దొర్నాల హరిబాబుకి నారాయణ పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : టిడిపి నాయకులు 10వ డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జ్ దొర్నాల హరిబాబు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా హరిబాబును మాజీ మంత్రి పొంగూరు నారాయణ పరామర్శించారు. నేరుగా హరిబాబు ఇంటికి చేరుకుని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. హరిబాబు తండ్రి చిత్రపటానికి పుష్పాలతో నారాయణ నివాళి అర్పించారు. ధైర్యంగా ఉండాలని హరిబాబుకి సూచించారు.

సంక్షేమ పథకాలతోనే మళ్లీ సిఎంగా జగన్

ప్రజాశక్తి-ఉదయగిరి

సంక్షేమ పథకాలతో 2024 జగనన్న సిఎం ఖాయమని జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఇత్తడి రమణయ్య అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు దస్తగిరి అహ్మద్, సర్పంచ్ తిరుపతి, నాయకులు తిరుపతిరెడ్డి, సచివాలయ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎంను చేసుకోవాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. 2024లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదప్రజల కోసం ముందు చూపుతో ప్రవేశపెట్టిన నవరత్నాలు అనే పథకాలు ప్రతి ఒక్కటి నెరవేర్చినట్లు వారు తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి సిఎం అని, ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని కలిసికట్టుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను పక్కనపెట్టి ఒకతాటిపై ఉండి మన పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి వలంటీర్లు, గృహ సారథులు సచివాలయ కన్వీనర్లతో కలిసి అత్యధిక మెజార్టీకి మనమందరం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి లక్ష్మయ్య, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, సర్పంచులు గౌస్ మొహిద్దీన్, సచివాలయ కన్వీనర్లు బాషా, రియాజ్ తదితరులున్నారు.

వన్యప్రాణి సంరక్షణపై రెడ్ అలెర్ట్

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి అటవీ రేంజ్ పరిధిలోని సీతారామ పురం, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, వరికుంటపాడు మండలాల్లోని రిజర్వ్ ఫారెస్ట్‌లో జింకలు, దుప్పిలు, కణుతులను వేటాడినచో తీవ్రమైన కఠిన చర్యలు చేపడతామని తుమ్మల ఉమామహేశ్వర రెడ్డి అటవీ క్షేత్రాధికారి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రేంజ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో అడవులో నీటి లభ్యత తక్కువైనందున అడవి జంతువులు తాగునీటి కోసం గ్రామాల్లోకి వస్తే వాటికీ ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. అడవి జంతువుల వేటను అడవి జంతువుల మాంసం విక్రయం చేసే సంఘటనలు ప్రజలకు తెలిసిస్తే యాంటీ పోచింగ్ సెల్ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, ఎపి మంగళగిరి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన యాంటీ పోచింగ్ సెల్ టోల్ ఫ్రీ నెంబరు 18004955909. ఈ టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీ జంతువుల వేటను, వల పన్నును అరికట్టుటకు అక్రమ వేటకు కరెంట్ తీగలను గుర్తించడానికి రెండు టీములను ఏర్పాటు చేసి నిరంతరం వారంలో 24గంటల గస్తీని ముమ్మరం చేశామన్నారు.

తెలుగుగంగ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ బదిలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు తెలుగు గంగ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న జి.సువర్ణమ్మ వెలిగొండ స్పెషల్ కలెక్టర్ పిఎగా బదిలీ అయ్యారు. గత మూడు సంవత్సరాలుగా ఆమె ఆత్మకూరు టెంకాయ తోపులో ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆమెను బదిలీ చేస్తూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తరోలు వెలువడ్డాయి. ఆమె స్థానంలో రాపూరు తెలుగు గంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న ఎం.రాజా రమేష్ ప్రేమ్ కుమార్‌ను ఆత్మకూరుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. మరో రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో శ్రీశ్రీ అంకాలమ్మ తల్లి అమ్మవారి పొంగళ్ల సందర్భంగా ఆదివారం మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామి రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌లు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చింతం పెద్ద సుబ్బారెడ్డి, బసిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, కల్లూరి వేంకటేశ్వర్ల రెడ్డి, చింతంరెడ్డి తిరుపతిరెడ్డి, బసిరెడ్డి ఆనందరెడ్డి,తోకల కొండా రెడ్డి, డబ్బుగుంట బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

అష్ఫాకుల్లా ఖాన్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు బస్టాండ్ సెంటర్‌లో ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ 123వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు రహంతుల్లా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అనేక మంది ముస్లిములు పాల్గొన్నారని తెలిపారు. వారి చరిత్రను కనుమరుగు చేసి నేడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని వారిని దేశభక్తులుగా కీర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. నేడు ప్రపంచంలో పాలస్తీనా - ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతుందని, దానివల్ల అమాయక ప్రజలు మరణిస్తున్నారన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ వంటి వారితో కలిసి సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్గనైజేషన్ స్థాపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ బ్రిటీష్ వారి విధించిన ఉరిశిక్షకు చిరునవ్వుతో స్వీకరించిన స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ అని కొనియాడారు. ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి గౌస్‌బాషా, సిపిఎం సీనియర్ నాయకులు సూర్యనారాయణ, రసూల్, నాగూరు బాషా, కాలేషా, మొహమ్మద్ రఫీ, మౌలాలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ఉరికంభం ఎక్కి ప్రాణాలు అర్పించిన అష్ఫాఖుల్లా ఖాన్ 123వ జయంతిని ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సుల్తాన్ షాహిద్ దర్గా ప్రాంగణంలో ఆటోనగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 18వ వార్డు కార్యదర్శి షేక్ నాయక్ అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి పి.యస్థాని బాషా మాట్లాడుతూ అష్ఫాఖుల్లా ఖాన్ జమీందారీ కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం పోరాటంలో పాల్గొన్నారు. భారతదేశంలో మతసామరస్యం కోసం పాటుపడిన మహోన్నత శక్తి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల కార్యదర్శి పి.యస్థాని, అధ్యక్షులు ఎస్‌కె అమీర్ బాషా, 18వ వార్డు కార్యదర్శి పి.మస్తాన్, పి.అస్గర్, ఎసిఎస్ కాలనీ ఆర్ కాలనీ ఆవాజ్ కార్యదర్శి ఎస్.కె నాయక్, మండల కమిటీ సభ్యులు, ఆటోనగర్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ 123వ జయంతిని ఆదివారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఆవాజ్ మండలం అధ్యక్ష కార్యదర్శులు ఇష్తిఖర్ అహ్మద్, సలీం అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రముఖ వైద్యులు సుబ్బరాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో అనేక మంది ముస్లింలు పాల్గొన్నారని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అతిచిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి అష్ఫాకులా ఖాన్ అన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు కింగ్ సుభాని, సంధాని జాఫర్, ఇమ్రాన్, రహంతుల్లా, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్టవ్ బీడీ కాలనీ సెంటర్ లో స్వాతంత్ర్య యోధుడు అష్ఫ ఖుల్లాఖాన్ 123 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె చాన్ భాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో 7లక్షల మంది ముస్లిములు అమరులయ్యారని తెలిపారు. వాళ్లలో 27 సంవత్సరాల్లోనే చిన్న వయసులో ఉరి తీయబడ్డ అష్ఫఖుల్లాఖాన్ త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు సర్దార్ అహ్మద్, ఆవాజ్ మండల నాయకులు స్టవ్ బీడీ కాలనీ నాయకులు ఇక్బాల్, నజీర్‌భాయ్, బాబు, కాలేషా, అఫ్రోజ్ షఫీ, మున్నా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

2024లోనూ జగనన్నే సిఎం కావాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రజలందరీ కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం రామస్వామిపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఎ మేకపాటిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. డప్పు వాయిద్యాలతో తమ గ్రామంలోకి ఎంఎల్ఎను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే అధికారులకు తెలిపి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గత సంవత్సరం రోజులుగా పర్యటిస్తూ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలను, వారి సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నవంబర్ 2వ తేదీ ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ కుటుంబం గత 50 సంవత్సరాల నుంచి మౌలిక సదుపాయాలు కల్పించే వ్యాపార సంస్థలను నడుపుతుందన్నారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ స్థానిక నాయకుడు సానా వేణుగోపాల్ రెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, ఐ వి రమణారెడ్డి, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దార్ జగదీష్ బాబు, సిఐ వేణు, రామస్వామి పల్లి వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు హారతలిస్తున్న మహిళలు

శంకరన్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి రూరల్ : ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజా సేవకుడు పేద ప్రజల రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అదర్శ మూర్తి ఎస్ఆర్ శంకరన్ 90వ జయంతి సందర్భంగా కావలి జనతాపేటలో ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేసిన మహనీయుడు బ్రాహ్మణ కులంలో జన్మించి తనకంటూ సొంత ఇళ్లు కూడా లేని నిరాడంబరతను అచరించి జీవితం అంత నిజాయితీగా గడిపిన మహోన్నతమైన వ్యక్తి శంకరన్ అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, మల్లి అంకయ్య, నరసింహారావు, కిషోర్, నారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ ఘటనపై విచారణ

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని చెన్నూరు పంచాయతీలోని సిద్ధారెడ్డిపాలెంలో ఇటీవల ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనపై కావలి డిఎస్‌పి వెంకటరమణ, ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్‌లు ఆదివారం విచారణ చేపట్టారు. గ్రామంలో తాగునీరు అందలేదని పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయడంతో తమపై ఫిర్యాదు చేస్తావా అంటూ ఇరువర్గాలు ఒకరిపై ఒకరి దాడి చేసుకోవడంతో ఈ ఘర్షణలో కొంతమంది గాయాలయ్యాయి. అధికారులు గ్రామంలో పర్యటించి ఇరు వర్గాల వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. గ్రామంలో మళ్లీ ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా ఉండేందుకు గ్రామంలో శాంతి పద్ధతులు భంగం కలగకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని డిఎస్‌పి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, అధికారులు పాల్గొన్నారు.

దళితులపై దాడికి కెవిపిఎస్ ఖండన : మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీలో దళితులపై వైసిపి పెత్తందార్లు జరిపిన దాడిని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాల్ తీవ్రంగా ఖండించారు. సర్పంచ్ భర్త వెంకట్ రమణనాయక్ తలపై గాయాలు చూడాలన్నారు. అలాగే వెంకటరమణ నాయక్ సమీప బంధువు వడితే నాగేశ్వరానాయక్ తలపై గాయాలు చూడాలన్నారు. ఈ విధంగా కత్తులతో నరికితే కావలి డిఎస్‌పి ఆదేశానుసారం దగదర్తి ఎస్ఐ సాధారణ కేసులు పెట్టారని విమర్శించారు. 307 సెక్షన్ పెట్టాల్సిన చోట 324 సెక్షన్ మాత్రమే కేసు పెట్టారన్నారు. చేసిన తప్పు నుంచి తప్పించుకునేందుకు కావలి నియోజకవర్గ వైసిపి నాయకులు తప్పుడు ప్రెస్‌మీట్‌లు పెట్టి వాస్తవాన్ని మరుగున పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.



గాయాలపాలైన దళితులు

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1267 / 2019

M/s.Syndicate Bank, SME Branch, Vedayapalem, Nellore, rep.by its Chief Manager - Plaintiff

Vs

E.Rajanikanth Reddy - Defendant

Notice to Defendant

E. Rajanikanth Reddy,
S/o **Venkata Subba Reddy,**
C/o P.V.R. Tire World, Residing at Jyothi Nagar, Trunk Road, Nellore.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంకు లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే14-11-2023** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - కరేడు

ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.54/2023-24 **టెండరు ప్రకటన** **తేది: 18-10-2023**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, కరేడు గ్రామ పంచాయతీ నందు ఒక సంవత్సర కాలమునకు అనగా తేది: 01-07-2023 నుండి 30-06-2024 వరకు ఈ దిగువ చూపిన షెడ్యూలు ప్రకారము సీలు వేసిన టెండర్లు తేది: 27-10-2023 మధ్యాహ్నం 2-00 గంటల వరకు మాత్రమే గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి గారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని అనుమతించబడును. అదే రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరులో పాల్గొను వారు నిర్ణయించబడిన దరావత్తు చెల్లించి, రసీదు పొంది టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరాలు	ధరావత్తు
1.	2023-2024 సం॥నకు PH సామాన్లు సప్లయి చేయుటకు	రూ.2,000/-
2.	2023-2024 సం॥నకు PH సిబ్బంది దుస్తులు పాదరక్షలు, కొబ్బరి నూనె మరియు సబ్బులు సప్లయి చేయుటకు	రూ. 500/-
3.	2023-2024 సం॥నకు చెత్త లాగు రిక్షాలకు విడి సామగ్రి సప్లయి చేయుటకు	రూ. 500/-
4.	2023-2024 సం॥నకు ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయి చేయుటకు	రూ.2,000/-

నిబంధనలు :- 1. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చేయబడును. 2. పని సంతృప్తికరముగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీకి కలదు. 3. కాంట్రాక్టు ఒక సంవత్సరకాలము మాత్రము. 4. టెండరు దారులు G.S.T., PAN, BANK ACCOUNT NUMBER కలిగి ఉండవలెను. 5. టెండరు దారులు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే ప్రతి వస్తువుకు టెండరు వేయవలెను. 6. గ్రామ పంచాయితీకి ప్రధానంగా కావలసిన, PH సామాన్లు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిలు మరియు సోడియం హైపోక్లోరైడ్ మొదలైన వానికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వానికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరుదారు ప్రయత్నించుటకు గ్రామ పంచాయతీ అంగీకరించబడదు. 7. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటీ కలిగి ఉండవలెను. 8. రవాణా ఖర్చులు టెండరు దారుడి భరించాలి. 9. టెండరు దారునకి, చెల్లింపులు చెక్కు ద్వారానే జరుపబడతాయి. 10. సప్లై ఆర్డర్ మరియు అగ్రిమెంట్‌కు అనుగుణంగా టెండరు దారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది. 11. టెండరు ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయితీకి కలదు.

సం/- **కె.యస్.చక్రవర్తి,** పంచాయతీ కార్యదర్శి,
కరేడు గ్రామ పంచాయతీ, ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.